www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 85 | శనివారం | 18, జనవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

- పారదర్శకంగా గ్రామసభల్లో లబ్దిదారుల ఎంపిక
- త్వరలో సర్వేయర్ల, గ్రామాధికారుల నియామకం
- రెవెన్యూ, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

హైదరాబాద్,జనవరి17(వార్త వేదిక సూర్య): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర పక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిదేనని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మొదటి విడతలో ఇండ్ల స్థలం ఉన్నవారికి ,రెండవ మిగతా 2లో..

## కలకలం రేపిన అఫ్జల్‌గంజ్ కాల్పుల కేసు

- పది ప్రత్యేక బృందాలతో పలుచోట్ల గాలింపు
- బిహార్‌కు చెందిన అమిత్ కుమార్ ముఠాగా గుర్తింపు

హైదరాబాద్,జనవరి17(వార్త వేదిక సూర్య): కలకలం రేపిన అఫ్జల్‌గంజ్ కాల్పుల కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పది ప్రత్యేక బృందాలతో హైదరాబాద్ సహా రాయ్‌పుర్, బిహార్‌తో పాటు అనుమానిత ప్రాంతాల్లో పోలీసుల గాలింపు కొనసాగుతోంది. కాల్పులు జరిపింది బిహార్‌కు చెందిన అమిత్ కుమార్ ముఠాగా పోలీసులు గుర్తించినట్లు సమాచారం. బీదర్‌లో దోపిడీకి పాల్పడి అక్కడ ఇద్దరిపై కాల్పులు మిగతా 2లో..



## బ్రిజేష్ ట్రిబ్యునల్ ఉత్తర్వులను స్వాగతిస్తున్నాం

- ఇది ముమ్మాటికీ నాటి కెసిఆర్ ప్రభుత్వ విజయం
- మాజీమంత్రి హరీష్ రావు

హైదరాబాద్,జనవరి17(వార్త వేదిక సూర్య): కృష్ణా జలాల పంపిణీపై బ్రిజేష్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలు.. ముమ్మాటికీ కేసీఆర్ ప్రభుత్వ విజయమే అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. మొదటి నుంచి సెక్షన్ 3 ప్రకారం నీళ్ల కేటాయించాలని కేసీఆర్ పట్టుబట్టారని పేర్కొన్నారు. తాజాగా ట్రిబ్యునల్ ఇచ్చిన మధ్యంతర మిగతా 2లో..



## దయ్యాలు వేదాలు వల్లిస్తున్నాయ్

- కాంగ్రెస్ రాజ్యాంగంపై చేసే వ్యాఖ్యలు అలాంటివే
- కాంగ్రెస్ అంబేద్కర్‌ను అవమానిస్తే మేం గౌరవించాం
- రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేసిన చీకటి చరిత్ర కాంగ్రెస్ పార్టీది.
- హైదరాబాద్ బీజేపీ నగర కార్యాలయంలో జరిగిన సంవిధాన్ గౌరవ్ అభియాన్ బీజేపీ వర్క్‌షాప్ కార్యక్రమం అనంతరం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): రాజ్యాంగం విషయంలో కాంగ్రెస్ పార్టీ తీరు చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుగా ఉంది. భారత రాజ్యాంగాన్ని అనేక రకాలుగా మిగతా 2లో..





## ప్రజావాణిలో 3,053 అర్జీలు

- భారీగా తరలి వచ్చిన ప్రజలు
- సమస్యలపై వెంటనే స్పందించిన ప్రజావాణి ఇంచార్జీ చిన్నారెడ్డి

హైదరాబాద్,జనవరి17(వార్త వేదిక సూర్య): మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 3,053 దరఖాస్తులు అందాయి. సమస్యలు తెలిపేందుకు ప్రజలు భారీ ఎత్తున ప్రజా భవన్ కు తరలి వచ్చారు. ప్రజావాణి ఇన్చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ దరఖాస్తు లలో ఎక్కువ శాతం ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చాయి. రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం కూడా దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 111, విద్యుత్ శాఖకు సంబంధించి 100, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 55, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 2,691 దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 96 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు.




## తొలి రోజునే కీలక ఒప్పందం

- సింగపూర్ ఐటీఈతో స్కిల్ యూనివర్సిటీ ఎంవోయూ
- నైపుణ్యాల అభివృద్ధికి పరస్పర సహకారం

హైదరాబాద్,జనవరి17(వార్త వేదిక సూర్య): ముఖ్యమంత్రి విదేశీ పర్యటనకు తొలిరోజునే విశేష స్పందన లభించింది. పర్యటనలో భాగంగా తెలంగాణ రైజింగ్ టీమ్ శుక్రవారం సింగపూర్లో పర్యటించింది. సీఎం రేవంత్ రెడ్డి వెంట ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు ఈ టీమ్‌లో ఉన్నారు.

తొలిరోజునే తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) క్యాంపస్ ను సందర్శించింది. అక్కడ నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించింది. అక్కడ శిక్షణను అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు, కాలేజీ సిబ్బందిని నేరుగా కలిసి మాట్లాడారు. అనంతరం ఐటీఈ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాద్లోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం మిగతా 2లో..

## థ్యాంక్స్.. మోదీజీ!

- విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ.11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించిన మోదీకి ధన్యవాదాలు
- ఆంధ్రుల అభీష్టం, కార్మికుల శ్రమ ఫలించింది
- విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సమర్ధవంతంగా నిర్వహించడంలో మేనేజ్మెంట్, కార్మికులు బాధ్యత తీసుకోవాలి
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్ కల సాకారమవుతోంది
- ఏడు నెలల్లోనే రాష్ట్రానికి రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి
- రూ. 2 లక్షల కోట్ల పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు
- పట్టుదలతో పనిచేశాం-చిత్తశుద్ధితో ముందుకెళ్ళాం-అద్భుత ఫలితాలు సాధించాం : ముఖ్యమంత్రి చంద్రబాబు



## వసూళ్ల కోసం సోదరులతోపాటు రేవంత్ ఆరు టీములు పెట్టారు

- తిరుపతిరెడ్డి, కొండల్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, రోనిన్ రెడ్డి, ఫహీం ఖురేషి, ఏవి రెడ్డిలతో ఆరుగురితో కూడిన ఆలీబాబా అర డజన్ దొంగల గ్యాంగ్
- కంపెనీలను బెదిరిస్తూ బ్లాక్ మెయిల్
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇయ్యకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు పోతే ఊరుకోము
- మీడియాతో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు



హైదరాబాద్,జనవరి17(వార్త వేదిక సూర్య): రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన దోపిడీ ముఠా రాష్ట్రంలో తిరుగుతుంది. రేవంత్ సోదరు లతో పాటు 6 గురు టీంను కంపెనీల వసూలు కోసం రేవంత్ రెడ్డి తిప్పుతున్నాడు. తిరుపతిరెడ్డి, కొండల్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, రోనిన్ రెడ్డి, ఫహీం ఖురేషి, ఏవి రెడ్డిలతో ఆరుగురితో కూడిన ఆలీబాబా అర డజన్ దొంగల గ్యాంగ్ తెలంగాణ రాష్ట్రంలో తిరుగుతుంది. ఈ ముఠా కంపెనీలను బెదిరిస్తూ బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు వసూలుకు తెగబడుతున్నది.వీరు కబ్జాలతోపాటు, భూ దందాలను చేస్తున్నారు. వీరి వసూళ్లను, బ్లాక్మెయిల్‌ని, భూ దందాలను పక్కదారి పట్టించడం కోసమే అనేక అంశాలను కాంగ్రెస్ అనవసరంగా తెర మీదకి తీసుకువస్తుంది. మిగతా 2లో..

## దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు చర్యలు

జీవ ఇంధనాల అభివృద్ధిపై భారతదేశం దృష్టి

భారత్ మొబిలిటీ ఎక్స్‌పో 2025' ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ,జనవరి17(వార్త వేదిక సూర్య): దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. గ్రీన్ టెక్నాలజీ, ఈవీలు, హైడ్రోజన్ ఇంధనం, జీవ ఇంధనాల అభివృద్ధిపై భారతదేశం దృష్టిసారిస్తోందన్నారు. దిగ్గజ వ్యాపారవేత్తలు రతన్ టాటా, ఒసాము సుజుకి భారతదేశ ఆటో రంగం వృద్ధికి.. మధ్యతరగతి ప్రజల కలను నెరవేర్చడానికి ఎంతో సహకారం అందించారని అన్నారు. భారత్ పెట్టుబడులకు స్వర్గధామమని.. మొబిలిటీ రంగంలో తమ భవిష్యత్తును రూపొందించుకోవాలని మిగతా 2లో..




## బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్

- 19 మంది మావోయిస్టులు మృతి
- జనవరిలోనే ఇప్పటివరకు 27 మంది మావోయిస్టులు మృతి
- 9 మంది భద్రతా బలగాలు మందుపాతర పేలుడులో మృతి
- గత ఏడాది 270 మందికి పైగా మావోయిస్టుల మృతి
- ఈ నెల 6న జరిగిన మందు పాతరలో 9 మంది జవాన్లు మృతి

ఛత్తీస్‌గఢ్,జనవరి17(వార్త వేదిక సూర్య): బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో 19 మంది మావోయిస్టులు మృతి చెందారు. నిన్న ఉదయం 9 గంటలకు ప్రారంభం అయిన ఎన్‌కౌంటర్‌లో ముందుగా నలుగురు చనిపోగా.. ఆ తర్వాత మృతుల సంఖ్య 12కు పెరిగింది. ఈ రోజు ఉదయం వరకు మొత్తంగా 19 మంది మావోయిస్టులు మృతి చెందారు. తెలంగాణ సరిహద్దు బీజాపూర్‌లోని మరూర్ బాకా, పూజారి కంకేర్ ప్రాంతంలో మావోయిస్టులకి, భద్రతా బలగాలకు మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 19 మంది నక్సలైట్ల మృతి చెందినట్లుగా భద్రత బలగాలు స్పష్టం చేశారు. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుండి మిగతా 2లో..





## ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం ప్రకారం నిధులు ఖర్చు చేయాలి

- శాఖల వారీగా ప్రతినెలా ఖర్చు వివరాలు వెల్లడించాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,జనవరి17(వార్త వేదిక సూర్య): ప్రతి శాఖలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం నిధులు సకాలంలో ఖర్చు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు తీరుపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశంలో సమావేశం నిర్వహించారు.

సబ్ ప్లాన్ చట్టం ప్రకారం శాఖల వారీగా చేసిన ఖర్చు వివరాలను ప్రతి నెల రోజులకు ఒకసారి వెల్లడించాలని అధికారులను ఆదేశిం చారు. ఉన్న నిధులను సంపూర్ణ స్థాయిలో వినియోగించాలని కోరారు. సబ్ ప్లాన్ చట్టం ప్రకారం చేస్తున్న వ్యయం ఆయా వర్గాల్లో ఆదాయం బాగా పెరిగేలా, ఆస్తులు మరింత సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. వీటికి సంబంధించిన పూర్తి వివరాలతో ఈనెల 23న నిర్వహించ బోయే సమావేశానికి రావాలని అధికారులను కోరారు. సబ్ ప్లాన్ చట్టం కోటా ప్రకారం ఇప్పటివరకు నిధులు ఖర్చు చేయని శాఖల అధికారులు రాబోయే రెండు నెలల్లో లక్ష్యాన్ని చేరుకునేందుకు ఎటువంటి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని ఆయా శాఖ అధికారులను ప్రశ్నించారు. బడ్జెట్ యేతర నిధులు ఖర్చు చేసే సమయంలోను ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం జనాభా దామాషా లో నిధుల ఖర్చు జరిగిందా? లేదా? అందుకు సంబంధించిన సంపూర్ణ సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. అమలుకు సంబంధించి గత ఎనిమిది సంవత్సరాలుగా క్షేత్రస్థాయిలో వివిధ శాఖల్లో అధ్యయనం చేసిన సెస్ నివేదికను సమా వేశాలు సంబంధిత అధికారులు ప్రదర్శిం చారు.

సెస్ అధికారులు పరిశీలించిన అంశాలు, వారు పరిశీలించిన అంశాలపై అధికారులు సాధించిన ఫలితాలను డిప్యూటీ సీఎం ఆరా తీశారు. ఇకనుంచి సెస్ అధికా రులు తమ నివేదికలను ఫైనాన్స్, ప్లానింగ్ శాఖ అధికారులకు అందజేసి వారితో తరచూ సమావేశం కావాలని సెస్ అధికారులను ఆదేశించారు. అటవీ భూముల్లో సోలార్ పవర్ ద్వారా మోటార్లు వినియోగించడం. ఆయా భూముల్లో వెదురు, అవకాడో, పామాయిల్ వంటి వాటితోపాటు అంతర పంటల సాగు ప్రాజెక్టులు మిగతా 2లో..

## రైతులు మద్దతు ధరకు కందులను అమ్ముకోవాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట,జనవరి17(వార్త వేదిక సూర్య): వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో కంది కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కందుల మద్దతు ధర 7,550 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, రైతులు మద్దతు ధరకు కందులను అమ్ముకోవాలని అన్నారు. వడ్లకు 48 గంటల్లో పేమెంట్ చేశా మని, సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చామని మంత్రి తెలిపారు.



ఈ నెల 26వ తేదీ నుంచి రైతు భరోసా ఇస్తామని ప్రకటిం చారు. వ్యవసాయ భూముల అన్నింటికి, రైతు భరోసా అర్హులైన లబ్ధిదారులు ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని, భూమిలేని రైతు కూలీలకు రూ 12,000 చెల్లిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

జనవరి 26వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం (జనవరి 7వ తేదీ) సిద్దిపేట జిల్లా, అక్కన్నపేట మండలం, రామవరంలో రూ. 25 కోట్లతో చేపట్టే హుస్నాబాద్ – రామవరం డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

హుస్నాబాద్‌లో మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఏడాదికి రెండు దఫాలుగా ఎకరానికి రూ.12 వేలు రైతుల అకౌంట్‌లో జమ చేస్తామని చెప్పారు. గుట్టలు, రాళ్ళు రప్పలు, రోడ్లు, నాలా కన్వెన్షన్ ఉన్న భూములకు రైతు భరోసా పథకం వర్తించదని స్పష్టం చేశారు. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ కానుక కింద రూ.12 వేలు అందజేస్తామని తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు.

# జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసిన కేటీఆర్

**మొయినాబాద్,జనవరి 17(వార్త వేదిక సూర్య):** జయశంకర్ సార్ అందించిన సేవలు తెలంగాణ రాష్ట్రం మరవబోదు అని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం రైతు ధర్నా కార్యక్రమానికి వెళ్తూ మొయినాబాద్ మండల కేంద్రంలోని టిఆర్ఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగరవేసి అనంతరం విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు రాంపల్లి సంతోష్ కుమార్ చారి ఆధ్వర్యంలో జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ సార్ కృషి ఎంతో ఉందని వారి కృషి వాళ్ళని తెలంగాణ రాష్ట్రం కూడా ఏర్పాటు అయ్యిందని జయశంకర్ సార్ చేసిన పోరాటాలను తెలంగాణ రాష్ట్ర సాధన కోసమే ఎంతో కృషి చేకూరిందని తెలంగాణ రాష్ట్రం వారి సేవలను మరవబోదని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, జిల్లా అధ్యక్షు రాలు స్వప్న,సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, మాణిక్ రెడ్డి, మాజీ ఎంపీపీ నక్షత్రం జవంత్, మాజీ సర్పంచ్, మంజుల రవి యాదవ్,మాజీ సర్పంచ్ఎండి రహ్యాఫ్,కృష్ణారెడ్డి కృష్ణారెడ్డి, దప్పురాజు, ఆరెకటికే మండల అధ్యక్షుడు శ్రీహరి, నాయకులు మహబూబ్, పూసల పరమేష్,షాబాద్ ప్రవీణ్, మరియు విశ్వకర్మ



మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.
పూసల పరమేష్,షాబాద్ ప్రవీణ్, ఆరెకటికే మండల అధ్యక్షుడు శ్రీహరి, విశ్వకర్మ మండల నాయకులు రాజగోపాల్ చారి కృష్ణమాచారి, కాళిదాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ అధికారులకు చిక్కిన డిండి ఆర్ఐ

**ఎల్ బి నగర్,జనవరి 17(వార్త వేదిక సూర్య):** కళ్యాణలక్ష్మి మంజూరు విషయంలో ఇబ్బందులు పెడుతూ లంచం డిమాండ్ చేసిన రెవిన్యూ ఇన్స్ పెక్టర్ ను నల్లగొండ ఏసీబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న సంఘటన ఎల్బినగర్ నియోజకవర్గంలోని హస్తినాపురం డివిజన్ లోగల ఊర్మిళ నగర్ లో శుక్రవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. డిండి మండలంలోని పడమటి తండాకు చెందిన రాత్ లాక్ పాండునాయక్ హైదరాబాద్ లో ఉంటూ ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. మంచి సంబంధం రావడంతో తన కూతురుకు మూడు సంవత్సరాల క్రితం వివాహం చేసాడు. ఇందుకు సంబంధించిన కళ్యాణలక్ష్మి చెక్కు విషయంలో హస్తినాపురం డివిజన్ లోని ఊర్మిళ నగర్ లో నివాసముంటున్న డిండి మండలం రెవిన్యూ ఇన్స్ పెక్టర్ శ్యామ్ నాయక్ ఫైల్ పై సంతకం పెట్టకుండా మూడు సంవత్సరాలుగా వేధిస్తూ లంచం డిమాండ్ చేసాడు. అడిగినంత రూ. 10 వేలు లంచం ఇస్తేనే మీకు కళ్యాణలక్ష్మి మంజూరు చేస్తానని కాళ్ళు మొక్కుతానని బ్రతిమిలాడిన లెక్క చేయకుండా, స్థానిక ఎమ్మెల్యే తో ఫోన్ చేయించిన లెక్కచేయకుండా ఇబ్బంది పెడుతుండడంతో గతంలో ఐదు వేలు ఇవ్వడం జరిగింది. మరో ఐదు వేల ఇవ్వాలని రెవిన్యూ ఇన్స్ పెక్టర్ అడుగగా పాండునాయక్ నల్లగొండ ఏసీబీ అధికారులను



బాధితుడు పాండు నాయక్

ఆశ్రయించాడు. శుక్రవారం రెండోసారి 5 వేలు ఇస్తుండగా ఊర్మిళ నగర్ లోని రెవిన్యూ ఇన్స్ పెక్టర్ శ్యామ్ నాయక్ ను తన ఇంట్లో ఏసీబి డిఎస్పీ జగదీష్ చంద్ర ఆధ్వర్యంలో అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. గతంలో కూడా పీఏపల్లి మండలం ఆర్ఐగా పనిచేస్తున్న సమయంలో శ్యామ్ నాయక్ సస్పెండ్ అయినట్టు తెలిసింది.










# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించిన తపస్

**హైదరాబాద్,జనవరి 17(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ బలపరిచిని ముగ్గురు అభ్యర్థులకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) మద్దతు ప్రకటించింది. శుక్రవారం హయత్ నగర్లో తపస్ రాష్ట్ర కమిటి, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శు లతో రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి హన్మంతరావు, నవాత్ సురేష్ లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి ఉమ్మడి కరీంనగర్ – నిజామాబాద్ – మెదక్ – ఆదిలాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య, ఉమ్మడి కరీంనగర్? – నిజామాబాద్ – మెదక్ – ఆదిలాబాద్? పట్టభద్రుల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజిరెడ్డి, ఉమ్మడి వరంగల్ – ఖమ్మం – నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తం రెడ్డి తపస్? సమావేశానికి హాజరై ఈ ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశానికి బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తనను ఎమ్మెల్సీగా గెలిపించి ఉపాధ్యాయుల సమస్యలపై చట్టసభలో మాట్లాడేలా చేయడంలో తపస్? కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఇప్పుడు బీజేపీ బలపరిచిన ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.

ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర కమిటీ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో మాట్లాడి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సమావేశంలో అభ్యర్థులు మల్క కొమరయ్య, సీ. అంజిరెడ్డి, పులి సరోత్తం రెడ్డి, ఏబీఆర్ఎస్ఎం ప్రతినిధులు లక్ష్మణ్ జీ, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్రావు, రాష్ట్ర పదాధికారులు నరేందర్ రావు, పాపిరెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శులు బండి రమేష్, తెల్కలపల్లి పెంటయ్య, రామకృష్ణ రెడ్డి లు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీలో

# రూ.150 కోట్ల అభివృద్ధి పనులు

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలు పరిష్కారం, వార్డులు అభివృద్ధి : మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

**చౌటుప్పల్, జనవరి 17(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలో గత ఐదు సంవత్సరాల కాలంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో రూ. 150 కోట్ల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని నూతన మున్సిపాలిటీ ప్రథమ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తెలిపారు.


చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడులేని విధంగా ఎమ్మెల్యే సహకారంతో 100 కోట్లు వెచ్చించి సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం పనులు చేపట్టి 90 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలు పరిష్కారం, వార్డులు అభివృద్ధి చేసినట్లుగా చైర్మన్ తెలిపారు. రూ. 55 కోట్లు మున్సిపల్ నిధులు, రూ. 45 కోట్లు టఫ్ ఐ డి సి నిధులు, రూ. ఐదు కోట్లు హెచ్ఎండిఏ నిధులతో రోడ్లు, మురికి కాలువలు, మౌలిక సదుపాయాలు కల్పించినట్లుగా చైర్మన్ రాజు తెలిపారు. రూ. 20 కోట్లతో అమృత్ పథకం కింద ట్యాంకుల



నిర్మాణం, రూ.32 కోట్లతో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు జరుగుతున్నాయని, రూ.10 కోట్లతో ఇంటిగ్రేట్ మార్కెట్ నిర్మాణం, రూ. 18 కోట్లతో చిన్నకొండూరు రోడ్డు నిర్మాణం, రూ. 10 కోట్లతో వలిగొండ రోడ్డు విస్తరణ పనులు చేపట్టినామని, ఇప్పటికే తంగడపల్లి రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యాయని, నాగులకుంట సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయని చైర్మన్ రాజు తెలిపారు.

చౌటుప్పల్ వరకు మెట్రో ట్రైన్ విస్తరణ పొడగింపు కోసం ప్రతిపాదనలు పంపినట్లుగా చైర్మన్ తెలిపారు. కరోనా సమయంలో, వరద సమయంలో ప్రజలతో మమేకమై వారికి అండగా నిలబడడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి విజన్ వల్ల ఈ ప్రాంతంకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, అన్ని రంగాలలో గణనీయంగా అభివృద్ధి చెందుతుందన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజల సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసినట్లుగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తెలిపారు.



## మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేత

**నల్లగొండ బ్యూరో, జనవరి 17(వార్త వేదిక సూర్య):** నల్లగొండ మండలం పెద్ద సూరారం గ్రామానికి చెందిన తంతెనపల్లి.నీరజ భర్త నాగరాజు కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూబీ51,000/-ల చెక్ ను మంత్రి క్యాంపు కార్యాలయంలో ఈరోజు లబ్ధిదారురాలికి అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో తిప్పర్తి మాజీ వైస్ ఎం .పి .పి పెండెం. అరుణా రామకృష్ణ, యూత్ నాయకులు టీ.మోహన్, రాజు, పి .సుమంత్,టీ .నవీన్, కే.శివ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### - కలెక్టర్ ఇలా త్రిపాఠి

**దేవరకొండ,జనవరి 17(వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల పరిధిలోని రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను సంబంధిత అధికారులు ప్రతి ఇంటికి తిరిగి క్షుణ్ణంగా పరిశీలించి






సర్వే నిర్వహించాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వేను పరిశీలించారు. ఆర్డిఓ ఎంపీడీవోతో చర్చించారు. ఈ కార్యక్ర మంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి కొండమల్లేపల్లి ఎంపీడీవో బాలరాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ చైర్మన్ కలిసిన నార్కట్‌పల్లి మండల ఎస్సీ సెల్ నాయకులు

**నల్లగొండ టౌన్, జనవరి 17 (వార్తా వేదిక సూర్య)** నల్లగొండ జిల్లా ఎస్సీ సెల్.చైర్మన్ బోడస్వామిని నార్కట్ పల్లి మండల ఎస్సీ సెల్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి



మండల. ఎస్సీ సెల్. వైస్ ప్రెసిడెంట్. చింత విజయకుమార్, ఎస్సీ సెల్ నాయకులు. చింత సైదులు పాల్, చింత శివశంకర్, చింత .సునీల్,చింత మహేష్, చింత విక్రం, తదితరులు పాల్గొన్నారు.

## గుజ్జ గ్రామంలో ఘనంగా హజరత్ సయ్యద్ అబ్బాస్ షాదుల్ల బాబా గంధం ఊరేగింపు

**యాదాద్రి భువనగిరి, జనవరి 17(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండలం, గుజ్జ గ్రామంలో ఎర్ర సైదులు – శ్రావణి ధంపతుల అధ్వర్యంలో నూతనంగా హజరత్ సయ్యద్ అబ్బాస్, షాదుల్ల బాబా దర్గా నిర్మించారు. ఈరోజు గుజ్జ గ్రామంలో గంధం ఉత్సవాలు ఘనంగా ఊరేగింపడం జరిగింది. భక్తులు, అధికా సంఖ్యలో విచ్చేసి, పూజలో పాల్గొని దేవుని దీవెనలు ఎల్లప్పుడూ మాపై ఉండలని



కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





## రామన్నపేట రైల్వే స్టేషన్‌లో
# రైళ్లను ఆపండి...

**పలు రైళ్లను పునరుద్ధరించాలని కేంద్రమంత్రికి వినతి**

**రామన్నపేట, జనవరి 17(వార్త వేదిక సూర్య):** శుక్రవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మరియు కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి నివాసంలో కలిసి రామన్నపేట పట్టణ కేంద్రంలో ఆపవలసిన నారాయణద్రి ఎక్స్ప్రెస్, ఫలక్నామ ఎక్స్ప్రెస్, కాచిగూడ మిర్యాలగూడ డెమో రైళ్లని ఆపకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వీటిని తక్షణమే పునరుద్ధరించాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అందుకు వారు స్పందించి రైల్వే అధికారులతో మాట్లాడి రామన్నపేటలో పలు రైళ్లను ఆపేందుకు కృషి చేస్తానని సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పివి శ్యామ్ సుందర్ రావు, నకిరేకల్ ఇంచార్జ్ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య,జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న,జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ,మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి,నార్కట్పల్లి మండల అధ్యక్షుడు శంకర్,వెంకటేశం తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రతి ఒక్కరూ సి.సి.టి.వి కెమెరాలను
# ఏర్పాటు చేసుకోవాలి

**- సి.ఐ.వెంకటేశ్వర్లు.**

**మోత్కూరు, జనవరి 17(వార్త వేదిక సూర్య):** ఆలయాలలో దొంగతనాలు జరగకుండా సి.సి.టి.వి. కెమెరాలను ఏర్పాటు చేసుకోవాని రామన్నపేట సి.ఐ. వెంకటేశ్వర్లు మోత్కూరు ఎస్.ఐ.డి.నాగరాజు అన్నారు మోత్కూరు. పట్టణంలో సాయిబాబా ఆలయంలో సి.సి.టి.వి కెమెరా



లను ప్రారంభిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొంగతనాలు జరగకుండా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో కూడా సి.సి.టి.వి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నాగరాజు, భక్తులు గడ్డం నర్సింహ్మా, కంబోజు మహేందర్ కూరేళ్ల రాజశేఖర్, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మన ఆత్మకూరు వాట్సప్ గ్రూప్
# సభ్యుల ఆర్థిక చేయూత...

**ఆత్మకూరు (ఎం),జనవరి 17(వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రాగీరు అంజయ్య కుటుంబ ఆర్థిక పరిస్థితిని సంబంధించి మన ఆత్మకూరు వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయడం జరిగింది దానికి స్పందించి ఉదారత చాటుకున్న వాట్సాప్ సభ్యుల సహకారంతో వచ్చిన నగదు 30,000 రూ.లు, మరియు 50 కిలోల



బియ్యంను మృతుని కుటుంబానికి ఈ రోజు అందజేయడం జరిగింది...ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,తాజా మాజీ ఎంపీటీసీ యాస కవిత,శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ మాజీ ఛైర్మెన్ మురారిశెట్టి మల్లేశం,ఎద్దు వెంకన్న,చెరుకు మల్లేష్,కోరే అయ్యాలం,పైల్ల బుచ్చిరెడ్డి,శిగ వీరస్వామి,గ్రామ యువకులు రాగటి సత్యనారాయణ,యాస కిరణ్,యాస గోవర్ధన్,మురారిశెట్టి సందీప్,తవిటీ రాజు,ఆరే శ్రీకాంత్,వీరసర్పు నరహరి,తవిటీ వెంకన్న,హరిబాబు,తొండల అనిల్,పంజాల రాజు,లోడి మహేష్ తదితరులు పాల్గొన్నారు...

## రోడ్డుప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యులను
## పరామర్శించిన ఎమ్మెల్యే మందుల సామేల్

**మోత్కూరు, జనవరి 17(వార్త వేదిక సూర్య):** మహారాష్ట్రలోని షిర్డీ–జౌరంగబాద్ మధ్య రోడ్డు ప్రమాదంలో మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప ఒకే కుటుంబానికి చెందిన నలుగురు శ్యామ్ శెట్టి ప్రేమలత, ప్రసన్న, లక్ష్మీ అక్షిత వైద్విక్ (6 నెలల) మృతి చెందిన విషయం తెలుసుకొని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ గురువారం రాత్రి కుటుంబ సభ్యులను పరామర్శించి..మనోధైర్యం కోల్పోద్దని సూచించారు.తాను ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అదుకుంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ లెంకల వేణు ఎర్రవెల్లి కృష్ణ,నోముల రమేష్ నేత, పల్లపు సమ్మయ్య తొంటఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## వెంకటయ్య ఆశయ సాధనకు
# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మోత్కూరు,జనవరి 17(వార్త వేదిక సూర్య):** విద్యార్థి,యువజన, ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేసిన సి.పి.ఐ.మండల నాయకుడు కొంపెల్లి వెంకటయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు వెంకటయ్య 14 వ, వర్ధంతి సందర్భంగా సి.పి.ఐ.మండల కార్యాలయంలో ఆ పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటయ్య చిన్నతనం నుంచే వామపక్ష భావజలంతో అఖిల భారత విద్యార్థి సంఖ్యలో చేరి విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాటాలు చేశారని అన్నారు ఏ. ఐ.ఎస్.ఎఫ్ సీపీఐ పార్టీ ఇచ్చిన పిలుపులో చురుకుగా పాల్గొని. ఏ.ఐ.వై.ఎఫ్ లో జిల్లా కార్యదర్శి గా ఎదగారని అన్నారు.

వెంకటయ్య మరణం సీపీఐ పార్టీ కి తీరని లోటని పేరొన్నారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నర్సయ్య సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, పట్టణ కార్యదర్శి పులకరపు మల్లేశం. మండల నాయకులు చాపల అంజయ్య, బుషిపాక నర్సింహ్మా, పోచం కన్నయ్య, నిలి గొండ ఆశోక్, తాడురు లక్ష్మి నర్సయ్య, గొలుసుల యాదగిరి, పెండెం కొంపల్లి తేజ,వెంకటేశ్వర్లు, వీర స్వామి, అంజయ్య,పాషా. తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ అభయ ఆంజనేయ స్వామి
# గుడి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

**వలిగొండ,జనవరి 17(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ గుడి కమిటీ చైర్మన్ గా ముద్దసాని లక్ష్మారెడ్డి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ధర్మకర్తలుగా ముద్దసాని జయసింహారెడ్డి, ముద్దసాని మంజుల, మొగిలి పాక పరశురాములను ధర్మకర్తలుగా ప్రమాణ స్వీకారం చేయించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారి పాల్గొన్నారు.

గుడి చైర్మన్ మాట్లాడుతూ , శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం దేవాలయము గుడిని అన్ని విధాలుగా పాలకమండలి ద్వారా గ్రామ పెద్దల ద్వారా విరాళ దాతల ద్వారా గుడికి కావలసిన సదుపాయాలు, వాటర్ సౌకర్యము, గుడి మండపము, గుడి చుట్టూ ప్రహరీ గోడ గేటు, ఏర్పాటు చేస్తామని, స్థానిక ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి సహకారము, ఎంపీ సహకారము మంత్రి గారి సహకారము తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మామిడి సత్తిరెడ్డి పబ్బు ఎల్లయ్య గౌడ్ , మండల నాయకులు యుగేందర్ రెడ్డి, వెంకట పాపి రెడ్డి , వంగాల అశోకు గౌడ్, రామచంద్ర రెడ్డి, రాజశేఖర్ రెడ్డి ,సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం స్వాధీనం

**ఎల్ బి నగర్, జనవరి 17(వార్త వేదిక సూర్య):** అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని సరూర్ నగర్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ సిఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు. సరూర్‌నగర్ పరిధిలో గల నందనవనం, బాలాపూర్, బడంగ్‌పేట్, మీర్‌పేట్, అల్మాస్‌గూడ, జిల్లెలగూడ, లెనిన్ నగర్‌లో శుక్రవారం తన సిబ్బందితో దాడులు జరిపామని తెలిపారు. దాడులలో 16.9 లీటర్ల బీరు, 21.52 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈకేసులలో అయిదుగురిని అరెస్ట్ చేసి వారిపై కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు కృష్ణయ్య, సామజ తదితరులు పాల్గొన్నారు.





## పలు అభివృద్ధి పనులను
# పరిశీలించిన కార్పొరేటర్

**సికింద్రాబాద్,జనవరి 17(వార్త వేదిక సూర్య):** రెజిమెంటల్ బజార్ లోని త్రాగునీటి పైప్ లైన్ పనులను శుక్రవారం స్థానిక మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పలువురు బస్తీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజీపడకూడదాని పేర్కొన్నారు. అలాగే ప్రజలకి ఏవిధంగా ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మోండా మార్కెట్ డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్ జైన్ తదితరులు పాల్గొన్నారు.




## ఇండియా అండర్ 17 ఫుట్‌బాల్ పోటీలకు మోత్కూరు విద్యార్థులు ఎంపిక

**మోత్కూరు,జనవరి 17(వార్త వేదిక సూర్య):** ఈ నెల 19 నుంచి 23 వరకు సిద్ధిపేట జిల్లా గజ్వేల్ జరిగే కెలో ఇండియా అండర్ 17 ఫుట్ బాల్ పోటీలకు స్థానిక సెక్రెడ్ హార్ట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జి.వర్షిణి, జి.నిఖిత ఎంపికైనట్లు ఆ పాఠశాల పి.ఈ.టి.మోత్కూరు యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## క్రీడలలో రాణిస్తున్న యువకుడు జాతీయ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక

**మోత్కూరు,జనవరి 17(వార్త వేదిక సూర్య):** ఇటీవల నల్లగొండలో జరిగిన రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో అడ్డగూడూరు మండలం కోటమర్తి గ్రామానికి చెందిన యువకుడు, సెక్రెడ్ హార్ట్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సిద్ధు చక్కటి ప్రతిభను కనబర్చారని జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోత్కూరు మానస ఒక ప్రకటన లో తెలిపారు. ఒడిశా రాష్ట్రంలో పూరిలో ఈ నెల 15 నుండి 20 జరుగుతున్న జాతీయ షూటింగ్ బాల్ లో తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైనా సిద్ధు క్రీడల్లో దూసుకుపోతున్నారని తెలిపారు.సిద్ధు ఎంపిక కావడం పట్ల షూటింగ్ బాల్ రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి.మహేష్ సభ్యులు, కృష్ణ కుమార్, నవీన్ హర్షం వ్యక్తం చేశారు.




## అరకొర బస్సులతో ప్రయాణికుల ఇక్కట్లు..

**మోత్కూరు,జనవరి 17(వార్త వేదిక సూర్య):** సంక్రాంతి పర్వదినం సందర్భంగా రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు ఈ నెల 11 నుంచి 17 వరకు సెలవులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో పట్నం నుంచి పిల్లపాపలతో పల్లెలకు వచ్చిన ప్రజలు తిరుగు



ప్రయాణంలో మోత్కూరు బస్టాండ్ కిక్కిరిసిపోయి ఉన్న ఆర్టీసీ బస్సులో తప్పదు ప్రయాణం అంటూ అదే బస్సులో ఎగబడిన ఎక్కారు. యాదగిరిగుట్ట డిపో చెందిన ఆర్టీసీ బస్సు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి వెళ్లి తిరుగు ఉప్పల్ "కు వెళ్తున్న ప్రయాణంలో ప్రయాణికులు ఎగపడి ఎక్కుతున్నా చిత్రం " వార్త వేదిక సూర్య "ప్రతినిధి కెమెరాకు చిక్కింది.

## సంక్షేమ పథకాల సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్ గంగాధర్

**రామన్నపేట, జనవరి 17(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల సర్వే పనులు క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని అదనపు కలెక్టర్ గంగాధర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని సిరిపురం గ్రామంలో చేపట్టిన సర్వే



పనులను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో అర్హులైన లబ్ధిదారు లకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సి లాల్ బహుదూర్, ఎంపీడీవో భూక్యా యాకూబ్ నాయక్, ఏపీఓ వెంకన్న, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుంచం ఇద్దయ్యని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, జనవరి 17 న్యూస్(వార్త వేదిక సూర్య):** కొండమల్లెపల్లి మండల పరిధిలోనీ చింతకుంట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంచం ఇద్దయ్య ఇటీవల అనారోగ్యానికి గురైయిన్నారు.శుక్రవారం చింతకుంట్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కుంచం ఇద్దయ్యని పరామర్శించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరగా కోలుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రు నాయక్, యువజన విభాగం మండల అధ్యక్షుడు రమావత్ తులసిరామ్ పంది హరికృష్ణ కావాటి వెంకటేష్, పంగలాలయ్య,యాదయ్య,రాధాకృష్ణ, వెంకులు, యాదయ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY









# నృత్యమయూరి.. శంకరమంచి ఆదిలక్ష్మి..

## అయోధ్యలో ఘనంగా నిర్వహించే శ్రీరామ నవమి వేడుకల్లో వారాహి డాన్స్ అకాడమీకి చోటు

**చౌటుప్పల్, జనవరి 17(వార్త వేదిక సూర్య):** ఆరు ఏళ్ల వయసులోనే కూచిపూడి భరతనాట్య ప్రదర్శనలు ఇస్తూ ఆహో అనిపించుకుంటుంది . కాలికి గజ్జె కట్టిందంటే నటరాజ స్వామి ఆడినట్టు ఉంటుంది . కాలికి గజ్జ కట్టి ఆదిలక్ష్మి పలు వేదికలపై అబ్బురపరిచేలా నృత్య ప్రదర్శనలు ఇచ్చింది. ఆమె ప్రతిభ ను చూసి పలు సంస్థలు అకాడమీలు గిన్నిస్ రికార్డులు వరల్డ్ రికార్డులతో అవార్డులు ఇచ్చి ముందుకు తీసుకెళుతున్నాయి. ఆమె సొంతంగా నాలుగు ఇనిస్టిట్యూట్ లు పెట్టి ఉన్నత స్థాయికి చేరుతూ ఇప్పటివరకు 108 విద్యార్థులకు శిక్షణ ఇచ్చింది. వారాహి డాన్స్ అకాడమీ నాలుగు ఇన్స్టిట్యూట్లకు అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. ఆమె శంకరమంచి ఆదిలక్ష్మి.

ఆంధ్ర రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన నందుల ప్రసాద్ రావు, లక్ష్మీరాజ్యం దంపతులకు చెందిన ఇద్దరు కుమార్తెలు ఓ కుమారుడు. రెండో కుమార్తె అయిన శంకరమంచి వెంకట ఆదిలక్ష్మి. ఆరవ ఏటనే అమ్మ గారైన లక్ష్మీ రాజ్యం వీణ నాట్యంలో ఆదిలక్ష్మి ని చేర్పించి శిక్షణ ఇప్పించారు. చిన్న వయసులోనే నాట్యంలో మెలకువలు నేర్చుకొని నాట్య ప్రదర్శన ఇచ్చారు . మొదటి గురువు శ్రీమతి సుబ్బలక్ష్మి , రెండవ గురువు శ్రీమతి పద్మ వద్ద విద్య నేర్చుకున్నారు. ఆమె నృత్యం లోనే కాదు చదువులో కూడా రాణించేది. 14 ఏటనే హిందీలో పండిట్ పట్టా అందుకొని మంచి పేరు పొందారు . బీకాం చేసి హిందీ బీఇడీ లో మంచి ర్యా%శీ%క్స్ సాధించారు . చిన్నప్పటినుండి చదువు అంటే చాలా ఇష్టం. తండ్రిని ఒప్పించి రోజు పొరుగూరికి కాలేజీకి బస్సులో వెళ్లి వచ్చేది. పదో తరగతి చదువుతుండగానే 40 మంది విద్యార్థులకు ఇంట్లో ట్యూషన్ చెబుతూ వచ్చిన డబ్బులతో తను డిగ్రీ పూర్తి చేసింది. చదువులో లా పట్టా తీసుకొని లాయర్ గా స్థిరపడాలని ఆమే చిన్ననాటి కోరిక. కొన్ని కారణాలవల్ల వివాహం చేసుకొని శంకరమంచి వారి ఇంటికి రెండవ కోడలిగా అడుగు పెట్టింది . తన భర్త శంకరమంచి రమేష్ ప్రోత్సాహంతో వీణాలో డిప్లమా పట్టా పుచ్చు కున్నారు . హిందీ మ్యాథమెటిక్స్ సబ్జెక్టు మీద ఇష్టంతో స్కూల్లో 8 సంవత్సరాల పాటు సబ్జెక్టు టీచర్ గా జాబ్ చేశారు . నాట్యం పై అవగాహన ఉండడంతో పాటలపై ఆమె కంపోజ్ చేసి అవకాశం రావడంతో తను చిన్నప్పుడు నేర్చుకున్న నాట్యకలకు మరల ప్రాణం పోశారు .

మొట్టమొదటిసారిగా నవదుర్గ నాట్యాన్ని విద్యార్థులచే ప్రదర్శన ఇచ్చి అందరి ప్రశంసలు పొందారు . హైదరాబాద్ వనస్థలిపురంలో ఉంటూ నాట్య కళ ను వెలికి తీసి ఎన్నో ప్రదర్శన లు ఇస్తూ సొంతంగా ఇన్స్టిట్యూట్ పెట్టి తన భర్త శంకర మంచి రమేష్ చెప్పిన వారాహి పేరున ఇనిస్ట్యూట్ ఏర్పాటు చేశారు. ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ ఉన్నత స్థాయికి చేరుకున్నారు. నాలుగు ఇనిస్టిట్యూట్ కు వారాహి డాన్స్ అకాడమీ అధ్యక్షురాలుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటివరకు 180 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. మహాశివరాత్రి పంచారామం కార్తీక మాసంలో శ్రీశైలం, శ్రీకాళహస్తి , ముక్కోటి వాడు అన్నవరం, ద్వారక తిరుమల, విజయవాడ కనకదుర్గ, గుడివాడ, యాదాద్రి, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉన్న ప్రముఖ దేవాలయాల్లో ప్రోగ్రాములతో స్వామి అమ్మవారికి నాట్యంలో నాట్య నీరాజనాలు అర్పించారు. ఇప్పటివరకు పలు అవార్డులు ప్రశంసలు అందుకున్నారు. 9 వరల్డ్ రికార్డ్ లు, మూడుసార్లు గిన్నిస్ రికార్డులు అందుకున్నారు. తల్లిదండ్రులు, గురువులు, తన భర్త ప్రోత్సాహంతోనే నాట్యం పట్ల ఆసక్తిని పెంచుకున్నామని నృత్యంలో మెలకువలు నేర్చుకొని చిన్నారులకు పలు వేదికలపై నృత్య ప్రదర్శన ఇప్పించేందుకు అవకాశం కల్పిస్తున్నామని ఆదిలక్ష్మి తెలిపారు.



సాంస్కృతిక కళలను ప్రోత్సహిస్తూ సనాతన ధర్మాన్ని పరిరక్షించేందుకు వారాహి డాన్స్ అకాడమీ తో యువతి యువకులకు పౌరాణిక ఆధ్యాత్మిక ప్రముఖ ఘట్టాల పై అవగాహన కల్పిస్తూ భరతనాట్యం కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్నామని తెలిపారు. ఈనెల 8, 9 తేదీలలో కాశి అయోధ్యలో తమ బృందం నాట్య ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు. అదే విధంగా శ్రీరామ నవమి వేడుకల్లో అయోధ్యలో తమ బృందం ప్రదర్శనలు ఇవ్వడం కోసం అనుమతించారని ఈ సందర్భంగా వారు తెలిపారు. 2007లో యాక్సిడెంట్ అయ్యి వెన్నుకి గాయం అయ్యి లేచి నడవలేని స్థితిలో కూడా ఆమె నాట్యంపై మక్కువతో లేచి నడవడమే కాకుండా వారి శిష్య బృందం కోసం వారి శిక్షణ ప్రతిభ కోసం నాట్యంలో ఎన్నో నూతన మెలుకువలతో ముందుకు దూసుకుని వెళ్లేలా శిక్షణ ఇస్తూ ముందుకెళ్తున్నారు వారు బాలవిహార్లో డ్యాన్స్ నేర్చుకున్నట్లు తెలియజేశారు తన నాట్య కళ కోసం తనలోని మానసిక శారీరక గాయాలను సైతం లెక్కచేయకుండా తన గమ్యం వైపు ప్రయాణిస్తున్న నాట్య మయూరి శంకరమంచి వెంకట ఆదిలక్ష్మి ఎందరికో ఆదర్శం స్ఫూర్తిదాయకం వారు వారి శిష్య బృందం ఎన్నో గొప్ప ప్రదర్శనలు ఈ సమాజానికి అందజేసి వారు ఉన్నత శిఖరాలకు ఎదగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ వారి నాట్యాప్రదర్శనల కోసం వారాహి జాన్స్ అకాడమీలో 0919912663827 సంప్రదించవచ్చు.

### అబ్బురపరిచే నాట్యం ఆకట్టుకున్న ప్రదర్శనలు

### 9 సార్లు వరల్డ్ రికార్డు, మూడుసార్లు గిన్నిస్ రికార్డు

### ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రదర్శనలు

### వారాహి డాన్స్ అకాడమీచే విద్యార్థులకు శిక్షణ















# రాష్ట్ర మహాసభల జయప్రదానికై ఇంటింటికి సిపిఎం

**నల్లగొండ బ్యూరో, జనవరి 17(వార్త వేదిక సూర్య):** ఉద్యమాల దిక్సూచి, పోరాటాల సారధి, కష్టజీవుల గొంతుక సిపిఐ ఎం రాష్ట్ర మహాసభలు జనవరి 25నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి దండం పల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం పిలుపునిచ్చారు .శుక్రవారం 5వ వార్డు గరుడాద్రి కాలనీలో రాష్ట్ర మహాసభలు సందర్భంగా ఇంటింటికి సిపిఎం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడైనా ప్రజల సమస్యల లో కొట్టుమిట్టాడుతున్న అక్కడ ఆ ప్రజల పక్షాన నికరంగా నిలబడే పోరు కెరటం కష్టజీవుల సిపిఎం రాష్ట్ర మహాసభలు సందర్భంగా జనవరి 25న సంగారెడ్డి పట్టణంలో జరిగే బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. పేదలు తలదాచుకోవడానికి జానెడు జాగలేక అల్లాడిపోతుంటే ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేసింది సిపిఎం అని అన్నారు.లగచర్లలో ప్రజల పక్షాన నిలిచి విజయం సాధించిందని గిరిజనులకు వెన్నుదన్నుగా నిలిచి పోడు సాగుతారు హక్కు పత్రాల సాధన పోరాటంలో అగ్రగామిగా నిలిచింది అని అన్నారు.కార్మిక హక్కుల రక్షణ కోసం రైతాంగానికి ఇచ్చిన హామీల అమలు కోసం అందరికీ ఉచిత ఆరోగ్యాన్ని అందించే ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం కోసం వ్యవసాయ కూలీల అసంఘటిత కార్మికుల కనీస వేతనాల చట్టాల అమలు ప్రజలను కోసం సమీకరించి ఉద్యమాలు నడిపింది సిపిఎం అని అన్నారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలుగా నిర్వహించిన ప్రజా పోరాటాలను సమీక్షించుకొని జరగబోయే మూడు సంవత్సరాల పోరాటాల కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు జనవరి 25న జరిగే బహిరంగ సభకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్ బివి రాఘవులు హాజరవుతున్నారని తెలిపారు.ఇంటింటి సిపిఎం ప్రచార కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ ,పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, శాఖ సభ్యులు బొడ్డుపల్లి సైదులు, సంజీవరెడ్డి, పి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.








## కొత్త రేషన్ కార్డుల జారీకి నిర్వహిస్తున్న
# సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



### రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి నల్గొండ జిల్లా స్పెషల్ ఆఫీసర్ అనిత రామచంద్రన్

**నల్లగొండ బ్యూరో,జనవరి 17(వార్త వేదిక సూర్య):** కొత్త రేషన్ కార్డుల జారీకే నిర్వహిస్తున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి మరియు నల్గొండ జిల్లా స్పెషల్ ఆఫీసర్ అనిత రామచంద్రన్ అన్నారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వేను తనిఖీ చేశారు.సర్వే బృందం చేస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలిస్తూ రేషన్ కార్డులకై వచ్చిన దరఖాస్తులను, జాబితాను పరిశీలించి అర్హులను మాత్రమే రేషన్ కార్డులకు ఎంపిక చేయాలని అన్నారు. అర్హత ఉన్న పేర్లను అక్కడికక్కడే నిర్ధారించాలని ఆమె సూచించారు. రేషన్ కార్డుల సర్వే సందర్భంగా పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధారించాలని చెప్పారు .అనంతరం ఆమె అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు ఇస్తున్న పౌష్టికాహారం, గుడ్లు , ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక అంగన్వాడి కేంద్రం రిజిస్టర్లు అన్నింటిని తనిఖీ చేసి ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని, చిన్నపిల్లలు ఎంతమంది ఉన్నారని అడిగారు. పిల్లల బరువు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, తక్కువ బరువు ఉన్న పిల్లల వివరాలను తప్పకుండా నమోదు చేయాలని, పౌష్టికాహార పంపిణీలో ఎలాంటి నిర్లక్ష్యం వహించొద్దని అంగన్వాడీ కేంద్రం టీచర్ ,ఆయాలకు సూచించారు.తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో జిల్లాకు సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మఇండ్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ పద్మ తదితరులు ఉన్నారు.

## 99 మంది పంచాయతీ
# కార్యదర్శుల సర్వీస్ బ్రేక్

**నల్లగొండ బ్యూరో,జనవరి 17(వార్త వేదిక సూర్య):** పంచాయతీ కార్యదర్శులు ఎలాంటి అనుమతి లేకుండా నెలలు తరబడి విధులకు గైహాజరు కావడంతో నల్గొండ జిల్లా కలెక్టర్,ఇల త్రిపాఠీ వారి సర్వీస్ ను బ్రేక్ చేసింది. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న 99 మంది పంచాయ తీ కార్యదర్శుల సర్వీస్‌ను బ్రేక్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, పంచా యతీ కార్యదర్శులు మండల పరిధిలోని ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి అనుమతి లేకుండా గత రెండు నెలలుగా ఒక్కొక్కరు ఒక్కో కారణం చేత గత రెండు నెలల నుంచి విధులకు హాజరు కావడం లేదు.
అయితే, విషయం తెలుసు కున్న కలెక్టర్ ఇల త్రిపాఠి వారి సర్వీస్‌ను బ్రేక్ చేస్తూ నిర్ణయం తీసు కున్నారు. అయితే, వారు తిరిగి విధుల్లోకి చేరేందుకు కలెక్టర్ వద్దకు రాగా.. గైర్హాజరైన రెండు నెలల కాలానికి సర్వీస్ బ్రేక్ చేస్తూ పంచాయతీ కార్యదర్శులకు వేర్వేరు ప్రాంతాల్లో పోస్టింగ్ ఇచ్చారు. కలెక్టర్ నిర్ణయంతో భవిష్యత్తులో రెగ్యుల రైజేషన్, ఇంక్రిమెంట్స్, పెన్షన్ల విషయంలో తమకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని పంచాయతీ కార్యదర్శులు లబోదిబోమంటున్నారు.

# ముఖ్య కార్యకర్తల సమావేశానికి వేలాదిగా తరలిరావాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు
### అన్నెపాక సంజీవ మాదిగ

**దేవరకొండ, జనవరి 17(వార్త వేదిక సూర్య):** మాదిగ,మాదిగ ఉపకులాల, ఏబిసిడి వర్గీకరణ పోరాటాల కోసం హైదరాబాదులో మేడి పాపన్న,ఆధ్వర్యంలో జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశానికి కదలి రావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అన్నెపాక సంజీవ మాదిగ అన్నారు. నల్గొండ జిల్లా కొండ మల్లేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో మాదిగ మాదిగ ఉపకులాల ఏబిసిడి చట్టబద్ధమైన, డిమాండ్ అని అత్యుత్తమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అభినందనీయమని, అదేవిధంగా ఆ రోజున శాసనసభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏబిసిడి వర్గీకరణకు పూర్తి మద్దతు ఇస్తున్నామని అన్నారు.

వర్గీకరణ అమలు కాకముందే ఉద్యోగ నియామకాలు చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లుఇచ్చే విధంగా చూడాలని అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో డప్పు చెప్పు వృత్తిదారులకు, 4000 రూపాయల పెన్షన్ ప్రకటించాలని ప్రభు త్వాన్ని కోరారు. ఈ మహా గర్జనకు గ్రామ గ్రామం నుండి మాదిగలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో దేవరకొండ నియోజకవర్గ అధికార ప్రతినిధి అందుగుల సీతయ్య, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర ప్రసాద్, సహదేవుడు, చిన్న యాదయ్య, సురేష్,తదితరులు పాల్గొన్నారు.




### జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో
# ఉచిత పశు వైద్య శిబిరం

**దేవరకొండ,జనవరి 17(వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండలంలోని చిన్న అడిశర్ల పల్లి గ్రామములో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి పశు వైద్యాధికారి డి ఎల్ డి ఏ నల్గొండ ఈవో డాక్టర్ రాజశేఖర్ మరియు మండల డాక్టర్ గంధం నాగయ్య హాజరై పశువులకు






గర్భకోశ సంబంధిత వ్యాధులను పరిశీలించి చికిత్స చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గేదెలకు ఆవులకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పశు సంపదను సంరక్షించుకోవాలని ఆయన అన్నారు. ఈ శిబిరంలో దూడలకు నట్టల నివారణ మందులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ గోపాలమిత్ర భూతరాజు సైదులు, పంది వెంకటయ్య రైతులు ఇంద్రకంటి సత్యనారాయణ రెడ్డి,బాతుక సత్తయ్య, రావుల శ్రీనయ్య, రావుల వెంకటయ్య,జాల శ్రీను, రవిరాళ్ళ శ్రీనయ్య, రావుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలి

**నల్లగొండ టౌన్, జనవరి 17 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ పట్టణంలో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన పోరాట కమిటీ కన్వీనర్ ఆవుట రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర జరుగుతున్న పనులు పరిశీలించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో సిపిఎం చేపట్టిన ఆందోళన ఫలితంగా కలెక్టర్ జనవరి 15 నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారని తెలిపారు. కానీ అక్కడ డోజర్ బండితో పిచ్చి మొక్కలు, కంపచెట్లు తొలగించడం మినహా ఎలాంటి ఇతర పనులు చేపట్టలేదని తెలిపారు. పగిలిన అద్దాలు, చోరీకి గురైన విద్యుత్ వైర్లు ,మద్యం సీసాలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నట్టు మౌలిక వసతుల కల్పనకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మౌలిక వసతులు కల్పించి లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు జనవరి 26 నాటికి స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. లేని యడల ఫిబ్రవరి మొదటి వారంలో లబ్ధిదారులతో కలిసి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఆక్రమింపజేసి నివాసాలు ఉండే విధంగా చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, ఊటుకూరు మధుసూదన్ రెడ్డి ,బొడ్డుపల్లి సైదులు, ఎస్కే లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## బాపూజీ నగర్ కాలనీలో
# పైపులైన్ పనుల పరిశీలన...

### నాణ్యతతో నిర్మాణం పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి
### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సహకారంతో అభివృద్ధికి అడుగులు.
### మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

**దేవరకొండ,జనవరి 17(వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొల్ముంతల్ పహాడ్ గ్రామ పంచాయతీకి చెందిన బాపూజీ నగర్ ఏరియాలో ప్రజలు త్రాగు నీటికి ఇబ్బంది పడుతున్న విషయం స్థానికులు



వెంకటేష్,మాజీ ఎంపిటిసి రామావత్ రాణి రాజు నాయక్ లు మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి గారి ద్రుష్టికి తీసుకు రాగ వారు వెంటనే స్పందించి దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సహకారంతో పైపు లైన్ నిర్మాణం పనులు చేపట్టారు.బాపూజీ నగర్ కాలనీలో శుక్రవారం రోజున నిర్మాణం పనులను పర్యవేక్షించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేసారు..

# శివకుమార్‌కు డాక్టరేట్ రావడం గర్వించదగిన విషయం

### యాదవ రాజ్యాధికార పోరాట సమితి
### అధ్యక్షులు చల్లా కోటేష్ యాదవ్

**నల్లగొండ బ్యూరో,జనవరి 17(వార్త వేదిక సూర్య):** మేము సైతం మీకోసం ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తున్న ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన శివకుమార్ యాదవ్ కు సౌత్ ఆఫ్రికా కు చెందిన ఏపీ కోజో ప్రొఫెటిక్ బైబిల్ యూనివర్సిటీ డాక్టర్ ఆఫ్ పిలాసఫీ ప్రకటించినందున తన స్వగ్రామం బోయగూడంలో శివకుమార్ ను శాలువాతో సత్కరించి యాదవ రాజ్యాధికార పోరాట సమితి అధ్యక్షులు చల్ల కోటేష్ యాదవ్ స్వీట్లు తినిపించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో రక్తదానం మరియు ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం వంటి ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తున్నందున అవార్డు రావడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు చేస్తూ ఉన్నత అవార్డులు పొందాలన్నారు.
సన్మానించిన వారిలో బోయగూడం యువకులు చల్లా మురళి యాదవ్,నెమలి శంకర్ రెడ్డి, తెనాలిసైదిరెడ్డి, దొండేటి నారాయణరెడ్డి, పగిడి కోటేష్,లింగాల రవి, పగిడి సాయి, కంభంపాటి శ్రీను, బత్తుల బంగారి, భాను సన్మానించారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

**దేవరకొండ,జనవరి 17(వార్త వేదిక సూర్య):**
ప్రశ్నించే గొంతుక,నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే యోధుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలను నల్గొండ జిల్లా దేవరకొండ కొండమల్లేపల్లి పట్టణలలో అంబేద్కర్ విగ్రహం వద్ద అటహాసంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో క్యూన్యూస్ శనార్తితెలంగాణ దేవరకొండ ఇన్చార్జ్ అడేపు సతీష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా ప్రతిపక్షంలో ఉన్న అధికారపక్షంలో ఉన్న అక్షరం ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ ఎప్పటికప్పుడు నిజాలను నిర్భయంగా చెబుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పాలకుల అవినీతి ఆగడాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియపరుస్తూ అంచలంచలుగా ఎదిగారని ఇప్పుడు బీసీ ఉద్యమాన్ని తన భుజాలపై వేసుకొని బీసీలను చైతన్య పరుస్తూ రాజ్యాధికారం లక్ష్యంగా పని చేస్తున్నటువంటి తీన్మార్ మల్లన్న ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు. ధైర్యానికి నిలువెత్తు నిదర్శనం మల్లన్ననే అని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లికంటి ఆంజనేయులు ఎమ్మార్పీఎస్ నాయకులు యాదగిరి,సహదేవుడు,అంజి,గిరి,సుమన్,హాబీబ్, ప్రజా సంఘ నాయకులు రమేష్ గ్యార గిరి మార్కెట్ డైరెక్టర్, రమేష్ వెంకటేష్ రిపోర్టర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

## కొర్ర చిన్న నాయక్ మృతి బాధాకరం

### దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, జనవరి 17(వార్త వేదిక సూర్య):**
కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొర్రోని తండాకు చెందిన కొర్ర చిన్న నాయక్ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం కొర్రోని తండాలో కొర్ర చిన్న



నాయక్ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం చిన్న నాయక్ కుటుంబ సభ్యులకు మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న నాయక్ ఆత్మకు శాంతి చేకూర్చాలని అన్నారు.చిన్న నాయక్ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమావత్ దశ్రు నాయక్,యువజన విభాగం మండల అధ్యక్షులు రమావత్ తులిసిరామ్, కొర్ర బీమా, పంది హరికృష్ణ, వెంకటేష్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమృతం రెస్టారెంట్ చిట్టిబాబు బిర్యాని షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ,జనవరి 17(వార్త వేదిక సూర్య):**
హైద్రాబాద్‌లోని LB నగర్, నాగోల్ మెయిన్ రోడ్డు మన్సూరాబాద్ వద్ద ఏర్పాటు చేసిన అమృతం రెస్టారెంట్ చిట్టిబాబు బిర్యాని షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య





అతిథిగా హాజరై,అమృతం రెస్టారెంట్ చిట్టిబాబు బిర్యాని షాప్ ను ప్రారంభించి, షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ .అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కసిరెడ్డీ జయంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ఎమ్మెల్సీ తీన్మార్‌మల్లన్న జన్మదిన వేడుకలు

### బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్.

### ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

**నల్లగొండ బ్యూరో,జనవరి 17(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినాన్ని పురస్కరించుకొని బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసారు.
ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం, అభ్యున్నతికి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న అభినవ పూలే తీన్మార్ మల్లన్న అని కొనియాడారు. తన దాతృత్వంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది పేద విద్యార్థుల విద్య కోసం, పేదల వైద్యం కోసం, ఇతరత్రా కార్యక్రమాలకు అన్నా అంటే నేనున్నానంటూ స్పందించి ఆర్థిక సహాయం అందించి ఎంతో మందిని దయార్ధ హృదయంతో ఆదుకున్న గొప్ప మహానుభావుడన్నారు. భవిష్యత్తులో రాజకీయంగా ఆర్థికంగా మరింత ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటు న్నానన్నారు.
మల్లన్నకు భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యలిజాల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి గండిచెర్వు చంద్రశేఖర్, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, పట్టణ కార్యదర్శి యలిజాల రమేష్, శ్రీరంగం, గడగొజు విజయ్ చారి, నేదునూరి సాయి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.







# ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్లగొండ బ్యూరో,జనవరి 17(వార్త వేదిక సూర్య):**
వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో చికిత్స పొందిన 41 మంది నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిది పథకం ద్వారా మంజూరు అయిన Rs. 13,36,000/- విలువ గల చెక్‌లను నేడు నల్గొండ పట్టణం లోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు తెలంగాణ



శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ" ముఖ్యమంత్రి సహాయనిధీ పథకం వలన నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు సహాయం అందుతుందన్నారు. నిరుపేద ప్రజలకు సహాయాన్ని అందించడం సంతోషంగా ఉందన్నారు.






### ముంబయి రంజీ టీమ్‌తో కలిసి

# రోహిత్ శర్మ ప్రాక్టీస్

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ.. ముంబయి రంజీ టీమ్ తో కలిసి ప్రాక్టీస్ చేసేందుకు సిద్ధమయ్యాడు. మంగళవారం ఆ జట్టు ప్రాక్టీస్ సెషన్‌కు రోహిత్ హాజరయ్యాడు. పేలవ ఫామ్ కారణంగా హిట్ మ్యాన్ ను జట్టు నుంచి తప్పించే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలోనే అతడు ముంబయి రంజీ జట్టుతో కలిశాడు. ఇటీవలే బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో విఫలమైన భారత జట్టు.. నెక్ట్స్ ఇంగ్లాండ్ టీ20, వన్డే సిరీస్ ఆడనుంది. అయితే వన్డే సిరీస్.. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మకు అత్యంత కీలకంగా మారింది. ఆస్ట్రేలియా పర్యటనలో దారుణంగా విఫలమైన నేపథ్యంలో కచ్చితంగా సత్తా చాటాల్సిన పరిస్థితి అతడికి ఎదురైంది. ఈ క్రమంలోనే ఫామ్‌ను అందిపుచ్చుకోవడానికి రోహిత్ శర్మ ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలిసింది. ఇందులో భాగంగానే అతడు రంజీ ట్రోఫీ ఆడేందుకు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 23 నుంచి ఆరంభం కానున్న రంజీ మ్యాచుల్లో ముంబయి జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడట. రంజీ ట్రోఫీ బరిలో దిగేందుకు.. వాంఖడేలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ స్టేడియాల్లో వారం రోజుల పాటు ముంబయి జట్టు ప్రాక్టీస్ చేయనుంది. ఆ జట్టుతోనే కలిసి హిట్ మ్యాన్ ప్రాక్టీస్ చేయాలని నిర్ణయించుకున్నాడు. అతడు ప్రాక్టీస్ సెషన్స్‌లో పాల్గొంటానని అధికారికంగా తమకు సమాచారం ఇచ్చినట్లు ముంబయి క్రికెట్ సంఘానికి చెందిన ఓ అధికారి చెప్పాడు.

# ఓపెనర్‌గా సంజూ శాంసన్

### సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టులోకి షమీ

### ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌కు టీమిండియా జట్టు ప్రకటన

సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో జరగనున్న ఐదు టీ20ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమవుతోంది. జనవరి 22న కోల్‌కతా వేదికగా జరిగే తొలి టీ20తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్ కోసం అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలెక్షన్ కమిటీ ఇప్పటికే 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును ప్రకటించింది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యం వహించనుండగా.. అనూహ్యంగా అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్సీ దక్కింది. వెటరన్ పేసర్ మహమ్మద్ షమీ సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టులోకి వచ్చాడు.

ఈ సిరీస్‌తోనే అంతను అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. అతను చివరిసారిగా ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో ఆడాడు. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్, హర్షిత్ రాణా.. జట్టులో చోటు దక్కించుకున్నారు. సౌతాఫ్రికా పర్యటనలో ఆడిన ఐదుగురు కుర్రాళ్లకు మాత్రం నిరాశే ఎదురైంది. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ ప్రారంభానికి ముందు బీసీసీఐ మూడు రోజుల ప్రాక్టీస్ క్యాంప్ నిర్వహించనుంది. జనవరి 18న కోల్‌కతా వేదికగా ఈ క్యాంప్ ప్రారంభమవ్వనుంది. సిరీస్ ఎంపికైన ఆటగాళ్లతో పాటు కోచ్‌లు ఈ శిభిరంలో పాల్గొననున్నారు. టీ20ల్లో 3 శతకాలతో చెలరేగిన సంజూ శాంసన్ ఫస్ట్ ఛాయిస్ వికెట్ కీపర్‌గా తుది జట్టులో చోటు దక్కించుకోవడంతో పాటు ఓపెనర్‌గా అభిషేక్ శర్మతో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించనున్నాడు. మూడో స్థానంలో తెలుగు తేజం తిలక్ వర్మ ఆడనున్నాడు. సౌతాఫ్రికా పర్యటనలో తిలక్ వర్మ రెండు సెంచరీలు బాదాడు.సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్ నాలుగు, ఐదు, ఆరో స్థానాల్లో ఆడనున్నారు. బంగ్లాదేశ్‌తో జరిగిన మూడు టీ20ల సిరీస్‌లో తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి అదరగొట్టాడు. ఆస్ట్రేలియా పర్యటనలోనూ అదే జోరు కొనసాగించాడు. అయినా అతనికి తుది జట్టులో చోటు దక్కే అవకాశాలు లేవు.



హార్దిక్ పాండ్యా రీఎంట్రీ ఇవ్వడంతో నితీష్ బెంచ్‌కే పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయి. అక్షర్ పటేల్ ఫస్ట్ ఛాయిస్ స్పిన్ ఆల్‌రౌండర్‌గా అవకాశం అందుకోనున్నాడు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తి బరిలోకి దిగనున్నాడు. ప్రస్తుతం అతను సూపర్ ఫామ్‌లోఉన్నాడు. పేసర్లుగా మహమ్మద్ షమీతో పాటు అర్ష్‌దీప్ సింగ్ ఆడనున్నారు. ఎక్స్‌ట్రా పేసర్ కావాలనుకుంటే హర్షిత్ రాణా జట్టులోకి వస్తాడు. అప్పుడు రవి బిష్ణోయ్ బెంచ్‌కు పరిమితం కావాల్సి ఉంటుంది. ఆస్ట్రేలియా పర్యటనలో అదరగొట్టిన తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డితో పాటు వాషింగ్టన్ సుందర్‌కు నిరాశే ఎదురవ్వనుంది. ఆరంభ మ్యాచ్‌ల్లో ఈ ఇద్దరూ బెంచ్‌కే పరిమితం కానున్నారు. ఎక్స్‌ట్రా స్పిన్ ఆల్‌రౌండర్ కావాలనుకుంటే సుందర్‌కు అవకాశం దక్కుతుంది.

**ఇంగ్లండ్‌తో తొలి టీ20.. భారత తుది జట్టు(అంచనా)**
సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, మహమ్మద్ షమీ, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి.

**టీ20 సిరీస్‌కు ఎంపిక చేసిన భారత్ జట్టు:**
సూర్యకుమార్ యాదవ్, సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, మహమ్మద్ షమీ, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం
18, జనవరి 2025



## 'మాట వినాలి' అంటున్న 'హరి హర వీరమల్లు'



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్'. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న 'హరి హర వీర మల్లు' చిత్ర పాటల కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి 'మాట వినాలి' అంటూ సాగే మొదటి గీతాన్ని నిర్మాతలు ఆవిష్కరించారు. ఈ పాటను స్వయంగా పవన్ కళ్యాణ్ ఆలపించడం విశేషం. సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేసే 'మాట వినాలి' లిరికల్ వీడియోతో 'హరి హర వీర మల్లు' సంగీత ప్రయాణం మొదలైంది. "వినాలి, వీరమల్లు మాట చెప్తే వినాలి" అంటూ తెలంగాణ మాండలికంలో పవన్ కళ్యాణ్ చెప్పే హృద్యమైన పంక్తులతో పాట ప్రారంభమైన తీరు అమోఘం. అందరూ పాడుకునేలా అర్థవంతమైన పంక్తులు, శక్తివంతమైన జానపద బీట్ లతో 'మాట వినాలి' గీతం మనోహరంగా ఉంది. పెంచల్ దాస్ అందించిన సాహిత్యం లోతైన భావాన్ని కలిగి ఉంది. మంచి మాటలను వినడం మరియు వాటి నుండి వచ్చే జ్ఞానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అద్భుతమైన సందేశంతో ఈ పాట సాహిత్యం నడిచింది. ప్రతి వాక్యం విలువైన జీవిత పాఠాలను అందిస్తుంది. జీవితంలో సానుకూలత మరియు ధర్మాన్ని స్వీకరించడానికి శ్రోతలను ప్రోత్సహిస్తుంది. అటవీ నేపథ్యంలో చిత్రీకరించిన 'మాట వినాలి' పాట విజువల్స్ ఆకట్టుకున్నాయి. అడవిలో మంట చుట్టూ వీరమల్లు అనుచరుల బృందం గుమిగూడినట్లుగా లిరికల్ వీడియోలో చూపించారు. ఇక పవన్ కళ్యాణ్ గ్రేస్ ఫుల్ డ్యాన్స్ లు పాట విడుదలైన కొద్ది నిమిషాల్లోనే సామాజిక మాధ్యమాల్లో సంచలనంగా మారాయి. ఎం.ఎం. కీరవాణి స్వరపరిచిన ఈ మనోహరమైన, ఆకర్షణీయమైన గీతం సంగీత ప్రియుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకునేలా ఉంది.

## పొంగల్ బ్లాక్‌బస్టర్ జాతరలో వెంకటేష్



విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పొంగల్ బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మించారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్ గా నటించారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో చార్ట్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అద్భుతంగా అలరించి, హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో పొంగల్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ పొంగల్ బ్లాక్ బస్టర్ జాతర సెలబ్రేషన్స్ గ్రాండ్ గా నిర్వహించారు.

పొంగల్ బ్లాక్ బస్టర్ జాతర సెలబ్రేషన్స్ ఈవెంట్ లో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. 'సంక్రాంతికి వస్తున్నాం' సక్సెస్ వన్ ఆఫ్ ది హ్యాపీయస్ట్ మూమెంట్ ఇన్ మై కెరియర్. కష్టపడి పని చేస్తే ఫలితం వస్తుందని నా నమ్మకం. ఆ నమ్మకాన్ని ఈ విజయం మరోసారి రుజువుచేసింది. ఇది మా విజయమే కాదు ఇంత గొప్పగా సపోర్ట్, లవ్ చేసిన తెలుగు ఆడియన్స్, ఫ్యాన్స్ సక్సెస్. ప్రేక్షకులు ఈ విజయాన్ని కోరుకున్నారు. ఇది ప్రేక్షకులు విజయం. ప్రేక్షకులు కోరుకుంటే ఆ ఎనర్జీ వస్తుంది. అనిల్ స్క్రిప్ట్ చెప్పినప్పుడే ఆ ఎనర్జీ వచ్చింది. ఆడియన్స్ పాజిటివ్ వైబ్స్ తో సినిమా తీశాం. ఈ రోజు ఆడియన్స్ సినిమాని సూపర్ డూపర్ హిట్ చేసినందుకు నిజంగా మనస్ఫూర్తిగా చాలా చాలా థాంక్స్. డైరెక్టర్ అనిల్, నిర్మాతలు దిల్ రాజు , శిరీష్, సినిమా యూనిట్ అందరికీ పేరుపేరునా థాంక్ యూ. సినిమాని ఎంకరేజ్ చేసిన మీడియాకి థాంక్ యూ. చాలా పాజిటివ్ రివ్యూస్ ఇచ్చారు. ఫిల్మ్ ఇండస్ట్రీలోని అందరూ మనస్ఫూర్తిగా ఫోన్ చేసి సినిమాని అభినందిస్తున్నారు అన్నారు.

## సుకృతి జీవితంలో మంచి జ్ఞాపకంలా గాంధీ తాత చెట్టు

దర్శకుడిగా ప్రపంచస్థాయి గుర్తింపు సాధించిన ప్రముఖ దర్శకుడు సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'గాంధీ తాత చెట్టు'. పద్మావతి మల్లాది దర్శకురాలు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి శ్రీమతి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది.




కాగా ఈ చిత్రాన్ని జనవరి 24న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి దర్శకుడు జీనియస్ సన్సేషనల్ దర్శకుడు సుకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసమావేశంలో సుకుమార్ మాట్లాడుతూ " సుకృతికి చిన్నప్పటి నుంచి సింగింగ్ అంటే చాలా ఇష్టం. తనకు నటన మీద పెద్దగా ఆసక్తి లేదు. కానీ దర్శకురాలు పద్మ, నిర్మాతల్లో ఒకరైన సింధు యాక్టింగ్‌కు ఒప్పించారు. ఈ ఇద్దరిది సినిమా విషయంలో ఎంతో పెద్ద జర్నీ. సుకృతి నటిస్తుందని నేను ఎప్పుడూ అనుకోలేదు. నాకు నమ్మకం లేదు. కానీ దర్శకురాలు పద్మని అడిగితే మాత్రం బాగా నటిస్తుంది అని చెప్పేది. మొహమాటానికి సినిమా చేయకు అని చెప్పాను. కానీ సుకృతి యాక్టింగ్ చూసిన తరువాత షాక్ అయ్యాను. అంత బాగా నటించింది. నా కూతురు ఈ సినిమాలో బాగా చేసింది అని చెప్పడానికి నేను ఏ మాత్రం సందేహించను. ఈ సినిమాను పద్మ, సింధులు ఎంతో కష్టపడి పట్టుదలతో పూర్తిచేశారు. కథ బాగా చెప్పగలిగితే సినిమా బాగా తీయగలరు. దర్శకురాలు కథ బాగా చెప్పింది అదే విధంగా ఈ సినిమా అంతే సూపర్‌గా తెరకెక్కించింది. ఈ సినిమా సుకృతి లైఫ్‌లో ఒక మంచి జ్ఞాపకంలా మిగిలిపోతుంది. సినిమాలో అందరూ బాగా నటించారు. నవీన్, రవి ఈ సినిమాను నిర్మించడం, విడుదల చేయడం ఎంతో ఆనందంగా ఉంది. మూడు గంటలు మనుషులను కూర్చొబెట్టి ఎంటర్‌టైన్ చేయగలిగితే ఆ మూడు గంటలు క్రైమ్ తగ్గిపోతుందని భావిస్తాను. ఎంటర్‌టైన్‌మెంటే మేసేజ్‌గా ఫీలవుతున్నాను. అయితే ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు మేసేజ్ ఇచ్చే సినిమా చేయడం అదృష్టం. గాంధీ తాత చెట్టులో ఈ రెండూ ఉన్నాయి. తప్పకుండా ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను' అన్నారు.


## క్రేజీ సీక్వెల్‌లో మృణాల్

తెలుగు సినిమాల్లో ఇటీవల క్రేజీ ఆఫర్స్ అందుకొని ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన మృణాల్ ఠాకూర్ ఇప్పుడు బాలీవుడ్‌లోనూ తన స్థాయిని పెంచుకుంటోంది. దుల్కర్ సల్మాన్ సరసన 'సీతారామం'లో నటించిన మృణాల్ సాలీడ్ సక్సెస్ సాధించిన తరువాత బాలీవుడ్ వైపు మరింత దృష్టి పెట్టింది. ఓ వైపు తెలుగులో చేస్తూనే నార్త్ లోను బిజీ అవ్వాలని అనుకుంది. తెలుగులో చివరగా ఫ్యామిలీ స్టార్ సినిమాలో నటించిన విషయం తెలిసిందే. పరశురామ్ దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద దారుణంగా డిజాస్టర్ అయ్యింది. అనంతరం పాన్ ఇండియా మూవీ కల్కిలో ఒక స్పెషల్ పాత్రతో మెప్పించింది. ఇక మళ్ళీ కొంత కాలం అనంతరం కొన్ని కథలు విన్నప్పటికి పెద్దగా నచ్చలేదట. రీసెంట్ గా అడివి శేష్ తో డెకాయిట్ సినిమాకు ఓకే చెప్పింది. అలాగే ప్రస్తుతం ప్రభాస్ లైనప్ లో ఉన్న ఒక సినిమాలో ఛాన్స్ దక్కే అవకాశం ఉన్నట్లు రూమర్స్ వస్తున్నాయి కానీ ఇంకా సరైన క్లారిటీ రాలేదు. ఇక లేటెస్ట్ గా, మృణాల్ ఠాకూర్ మరో బిగ్ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అజయ్ దేవగణ్ నటించిన బ్లాక్ బస్టర్ హిట్ 'సన్ ఆఫ్ సర్దార్'కి సీక్వెల్ రూపొందనుంది, ఇందులో మృణాల్ ప్రధాన పాత్రలో నటించనుందట. 2012లో విడుదలైన 'సన్ ఆఫ్ సర్దార్' తెలుగులో సూపర్ హిట్ అయిన 'మర్యాద రామన్న'కు రీమేక్‌గా తెరకెక్కింది. అజయ్ దేవగణ్ నటనతో ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్ రూపొందించేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. అజయ్ దేవగణ్ తన గత పాత్రను తిరిగి చేస్తుండగా, ఈ సీక్వెల్‌లో కథలో కొత్త పంథా, కొత్త పాత్రలను చేరుస్తున్నారు.



ఫస్ట్ పార్ట్ లో నటించిన సోనాక్షి సిన్హాను కాదని ఈసారి మృణాల్ ఠాకూర్ ని ఫైనల్ చేసే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. నిర్మాత శిరీష్ లిస్టులోకి మృణాల్ పేరు రాగానే సినిమా మీద అంచనాలు మరింత పెరిగాయి. మృణాల్ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చినప్పటి నుంచి తన నటనతో ప్రేక్షకులను మెప్పిస్తూ వస్తోంది. 'సూపర్ 30,' 'జెర్సీ' వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో మంచి గుర్తింపు పొందిన మృణాల్, ఇప్పుడు అజయ్ దేవగణ్‌తో కలిసి నటించడం తన కెరీర్‌కి పెద్ద టర్నింగ్ పాయింట్‌గా నిలుస్తుందని చెప్పవచ్చు. తన ప్రతి పాత్రలో కొత్తదనాన్ని చూపిస్తూ, బాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకుంటోంది మృణాల్.

## సాల్ట్ అండ్ పెప్పర్ స్టైల్‌లో అజిత్ కుమార్ 'పట్టుదల'



అగ్ర కథానాయకుడు అజిత్‌కుమార్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'విడాముయర్చి'. 'పట్టుదల'గా విడుదల చేస్తున్నారు. ఈ భారీ బడ్జెట్ చిత్రం ఫిబ్రవరి 6న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ అవుతోంది. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి భారీ అంచనాలతో రూపొందుతోన్న ఈ సినిమా కోసం అభిమానులు, సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే 'పట్టుదల' సినిమా నుంచి విడుదలైన టీజర్, సాంగ్స్, ప్రమోషనల్ కంటెంట్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. మూవీ రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను నెక్స్‌ట్ రేంజ్‌కు తీసుకెళ్లే క్రమంలో మేకర్స్ 'పట్టుదల' సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే..అజిత్ స్టైలిష్‌గా సాల్ట్ అండ్ పేపర్ లుక్‌తో నెవర్ బిఫోర్ అవతార్‌లో మెప్పించబోతున్నారు. ట్రైలర్‌లో తన వాళ్ల కోసం అజిత్ విలన్స్‌తో చేస్తున్న పోరాటాలు, అజిత్, చార్మింగ్ బ్యూటీ త్రిష మధ్య కుదిరిన క్యూట్ కెమిస్ట్రీతో పాటు అజర్ బైజాన్‌లో చిత్రీకరించిన యాక్షన్ సీక్వెన్స్‌లు అబ్బురపరుస్తున్నాయి. మరో వైపు యాక్షన్ కింగ్ అర్జున్ ఓ వైపు జైలులో ఖైదీగా, మరోవైపు స్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నారు. రెజీనా కసాండ్ర సైతం ఇప్పటి వరకు చేయనటువంటి వైవిధ్యమైన పాత్రలో అలరిస్తుందని ట్రైలర్‌లో ఆమెను చూస్తుంటేనే అర్థమవుతుంది. ఇంకా ఈ చిత్రంలో ఆరవ్, నిఖిల్ నాయర్ తదితరులు ఇతర పాత్రల్లో మెప్పించనున్నారు.

## 100 కోట్ల క్లబ్‌లో "సంక్రాంతికి వస్తున్నాం"

విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా పాజిటివ్ వైబ్ తో సక్సెస్ ఫుల్ గా 100 కోట్ల క్లబ్ లో చేరింది. విక్టరీ వెంకటేష్ – డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద వండర్స్ క్రియేట్ చేస్తోంది. కేవలం మూడు రోజుల్లోనే ఈ సినిమా 100 కోట్ల గ్రాస్ ని దాటేసి అదరగొట్టింది. సంక్రాంతికి రిలీజైన సినిమాలలో ఈ సినిమాకే మంచి ఆదరణ లభిస్తుండగా, మూడు రోజుల్లోనే 'డాకు మహారాజ్' రికార్డును గల్లంతు చేసి, స్ట్రాంగ్ కం బ్యాక్ ఇచ్చాడు వెంకీ మామ. తాజాగా ఈ సినిమా కలెక్షన్లకు సంబంధించి మేకర్స్ అఫీషియల్ గా స్పెషల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. విక్టరీ వెంకటేష్ – డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో ముచ్చటగా మూడవసారి వచ్చిన సినిమా 'సంక్రాంతికి వస్తున్నాం'. క్రైమ్ కామెడీ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా రూపొందిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించారు. జనవరి 14న సంక్రాంతి సందర్భంగా థియేటర్లలోకి వచ్చిన ఈ మూవీకి ముందు నుంచే మంచి పాజిటివ్ హైప్ క్రియేట్ అయింది. ఇక రిలీజ్ అయ్యాక ఆ హైప్ ను మూవీ రీచ్ అవ్వడంతో పాజిటివ్ రివ్యూలు కూడా వచ్చాయి. దీంతో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా భారీ ఓపెనింగ్ రాబట్టి, వెంకటేష్ కెరీర్ లోనే హయ్యెస్ట్ ఓపెనింగ్ రాబట్టిన సినిమాగా రికార్డును క్రియేట్ చేసింది.



మొదటి రోజే ఈ సినిమా భారత దేశంలో 45 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. రెండవ రోజు కూడా అదే హుషారుని కంటిన్యూ చేస్తూ 30 రోజుల్లో కోట్లకు పైగా కలెక్షన్లను రాబట్టింది. రెండు రోజుల్లోనే ఈ మూవీ 77 కోట్లకు పైగా వసూలు చేసిందనే విషయాన్ని మూవీ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేసింది. ఇక ముచ్చటగా మూడవరోజు ఈ మూవీ 100 కోట్లకు పైగా కలెక్షన్లను కొల్లగొట్టి, వెంకీ మామకు బ్లాక్ బస్టర్ పొంగల్ అనిపించింది. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా 3 రోజుల్లోనే ఏకంగా 106 కోట్ల గ్రాస్ ని రాబట్టింది అంటూ తాజాగా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాతలు అఫీషియల్ గా ఓ పోస్టర్ ను రిలీజ్ చేశారు. దానిపై "ఎనీ సెంటర్... సింగల్ హ్యాండ్... విక్టరీ వెంకటేష్ బ్లాక్ బస్టర్ పొంగల్... త్రీ డేస్ వరల్డ్ వైడ్ గ్రాస్ 106 కోట్లు" అంటూ మూవీ 100 కోట్ల క్లబ్ లో చేరిందన్న విషయాన్ని వెల్లడించారు. మొత్తానికి వెంకీ మామ ఈ సంక్రాంతి 'ఓజీ'గా నిలవడం విశేషం.

### 'డాకు మహారాజ్' రికార్డును బ్రేక్

ప్రస్తుతం బుక్ మై షో టికెట్ల ట్రేసింగ్ ని చూసుకుంటే సంక్రాంతికి రిలీజ్ అయిన అన్ని సినిమాల్లో కంటే 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకే ప్రేక్షకులు ఎక్కువగా ఆసక్తిని కనుమరుస్తున్నట్టుగా కనిపిస్తోంది. 2025 సంక్రాంతి కానుకగా రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' అనే పాన్ ఇండియా మూవీ, నందమూరి బాలకృష్ణ 'డాకు మహారాజ్', వెంకటేష్ 'సంక్రాంతి వస్తున్నాం' సినిమాలు రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. అందులో 'డాకు మహారాజ్' మూవీ నాలుగు రోజుల్లోనే 100 కోట్ల క్లబ్ లోకి చేరి బాలయ్య ఖాతాలో మరో అరుదైన రికార్డును సాధించింది. అయితే బాలయ్యకు ఈ 100 కోట్ల క్లబ్లో చేరడానికి నాలుగు రోజులు పడితే, వెంకీ మామకు మూడు రోజులే పట్టడం విశేషం. ఈ మూవీ ఇంతే హుషారుగా మరిన్ని రోజులు థియేటర్లలో ఆడితే వెంకటేష్ కెరీర్ లోనే హయ్యెస్ట్ గ్రాసింగ్ సినిమాగా నిలవడం ఖాయం.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**